1

# హెబ్రీ రాజ్యములు (1, 2 రాజులు)

పాత నిబంధన చరిత్రను 12 భాగాలుగా విభజించవచ్చును:[1]

1. జలప్రళయమునకు ముందు: సృష్టినుండి జలప్రళయం వరకు.
2. జలప్రళయం తరువాత: జలప్రళయం నుండి అబ్రాహాము పిలుపు వరకు.
3. పితరుల కాలం: అబ్రాహాము పిలుపునుండి ఐగుప్తులోనికి ప్రవేశించు వరకు.
4. ఐగుప్తులో నివాసం మరియు దాస్యము: ఐగుప్తు ప్రవేశం నుండి ఎఱ్ఱ సముద్రం దాటు వరకు.
5. అరణ్య ప్రయాణాలు: ఎఱ్ఱ సముద్రం దాటుట నుండి యొర్దాను నది దాటి కనానులోనికి ప్రవేశించువరకు.
6. కనానును జయించుట: కనానులో ప్రవేశించుట నుండి యెహోషువ మరణం వరకు.
7. న్యాయాధిపతులు: యెహోషువ మరణం నుండి సౌలు రాజుగా అభిషేకించ బడువరకు.
8. ఐక్య రాజ్యము: సౌలు రాజుగా అభిషేకింపబడిన దగ్గర నుండి సొలొమోను మరణం వరకు (సౌలు, దావీదు మరియు సొలొమోను పరిపాలనలు).
9. విభజింపబడిన రాజ్యము: రాజ్యము విభజింపబడిన దగ్గర నుండి ఉత్తర రాజ్య నాశనం వరకు (సమరయ పతనం).
10. యూదులు మాత్రమే: ఉత్తర రాజ్య నాశనం దగ్గర నుండి చెర నుండి తిరిగి వచ్చు వరకు.
11. బబులోను చెర: యెరూషలేము నాశనం దగ్గర నుండి చెర నుండి తిరిగి వచ్చు వరకు.
12. పునరుద్ధరణ: చెరనుండి తిరిగి వచ్చుట దగ్గర నుండి పాత నిబంధన చివరి వరకు.

ఈ రాజ్యములు కాలముల సుమారు తారీఖులు ఈ క్రింది విధముగా ఉన్నాయి:

సౌలు పరిపాలన – క్రీ.పూ. 1050–1010,[2]
దావీదు పరిపాలన – క్రీ.పూ. 1010–970,
సొలొమోను పరిపాలన – క్రీ.పూ. 970–930,
రాజ్యపు విభజన – క్రీ.పూ. 930,
ఉత్తర రాజ్యపు పతనము – క్రీ.పూ. 722,
దక్షిణ రాజ్యపు పతనము – క్రీ.పూ. 586.

ఇశ్రాయేలీయులు ప్రజలు 450 సంవత్సరముల పైబడి రాజు చేత పరిపాలింపబడ్డారు.

ఒక కుటుంబముగా మారిన ఈ ప్రజలగుంపు ఎప్పుడు ఎలా ఒక రాజ్యముగా మారారు? ఆ ఏక రాజ్యము మరియు దానినుండి ఉద్భవించిన రాజులకు ఏమి సంభవించింది? హెబ్రీ రాజ్యముల వృత్తాంతములో దేవుడెలా కలిసి ఉన్నాడు? 1, 2 రాజుల గ్రంథాలు ఈ కథను చెబుతాయి.

## రాచరికానికి సంబంధించిన చట్టాలు

ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తుకు వెళ్లినప్పుడు, వారు విస్తరించిన కుటుంబము. వారు ఐగుప్తులో 400 సంవత్సరములు ఉన్న సమయములో, వారు పండ్రెండు గోత్రములుగల విడివిడి ఒక జనాంగమైయ్యారు. దేవుడు వారిని ఐగుప్తు బానిసత్వము నుండి విడిపించి, అరణ్యములో దాదాపు 40 సంవత్సరముల కాలము వారిని గురించి జాగ్రత్త వహించాడు. ఈ సమయములో ఆయన మోషే ద్వారా వారికి ధర్మశాస్త్రమును అనుగ్రహించాడు. అప్పటికి వారికి రాజు లేనప్పటికి, తరువాత కాలము వారిని పరిపాలించబోయే రాజులను గురించిన చట్టాన్ని ఆయన దానిలో చేర్చాడు:

> "నీ దేవుడైన యెహోవా నీకిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించి దాని స్వాధీనపరచుకొని అందులో నివసించి నా చుట్టునున్న సమస్త జనులవలె నా మీద రాజును నియమించుకొందు ననుకొనిన యెడల, నీ దేవుడైన యెహోవా ఏర్పరచువానిని అవశ్యముగా నీమీద రాజుగా నియమించుకొనవలెను. సహోదరులలోనే ఒకని నీమీద రాజుగా నియమించుకొనవలెను. నీ సహోదరుడుకాని అన్యుని నీమీద నియమించుకొనకూడదు. అతడు గుఱ్ఱములను విస్తారముగా సంపాదించుకొనవలదు; తాను గుఱ్ఱములను హెచ్చుగా సంపాదించుటకుగాను జనులను ఐగుప్తునకు తిరిగి వెళ్ళనియ్యకూడదు; ఏలయనగా యెహోవా–ఇకమీదట మీరు ఈ త్రోవను వెళ్ళకూడదని మీతో చెప్పెను. తన హృదయము తొలగి పోకుండునట్లు అతడు అనేక స్త్రీలను వివాహము చేసికొనకూడదు; వెండి బంగారములను అతడు తనకొరకు బహుగా విస్తరింపజేసికొనకూడదు.
>
> మరియు అతడు రాజ్య సింహాసనమందు ఆసీనుడైన తరువాత లేవీయులైన యాజకుల స్వాధీనములోనున్న గ్రంథమును చూచి ఆ ధర్మశాస్త్రమునకు ఒక ప్రతిని తన కొరకు వ్రాసికొనవలెను; అది అతని యొద్ద ఉండవలెను. తన రాజ్యమందు తానును తన కుమారులును ఇశ్రాయేలు మధ్యను దీర్ఘాయుష్మంతులగుటకై తాను తన సహోదరులమీద గర్వించి, ఈ ధర్మమును విడిచిపెట్టి కుడికిగాని యెడమకుగాని తాను తొలగక యుండునట్లు తన దేవుడైన యెహోవాకు భయపడి యీ ధర్మశాస్త్రము వాక్యములన్నిటిని యీ కట్టడలను అనుసరించి నడువ నేర్చుకొనుటకు అతడు తాను బ్రతుకు దినములన్నిటను ఆ గ్రంథమును చదువుచుండవలెను" (ద్వితీయోపదేశకాండము 17:14–20).

పాత నిబంధన ప్రకారము, రాజు కావాలన్న ఇశ్రాయేలీయుల కోర్కెను దేవుడు ప్రతి కూలంగా చూచాడు. ప్రజలపై పరిపాలించుటకు రాజు నియమింపబడకముందు, దేవుడే వారికి రాజై ఉన్నాడు; వారు ఒక దైవిక రాజ్యమై యున్నారు. వారు రాజు కావాలని అడిగినప్పుడు, వారు "సకల జనుల మర్యాద చొప్పున" అని అడిగారు. దేవుడు "వారిపై రాజుగా ఉండకుండ" వారు తిరస్కరించారని దేవుడు చెప్పాడు (1 సమూయేలు 8:5, 7).

అయినప్పటికి రాజును కలిగియుండుటలో వ్యతిరేక పర్యావసనాలను తగ్గించుటకు ద్వితీయోపదేశకాండము 17లో దేవుడు నియమాలను ఇచ్చాడు. ప్రజలు దేవుని ఆజ్ఞలకు

విధేయులైతే, వారి రాజు వారిని అణగద్రొక్కడు లేక వారి పట్ల విరోధి అవ్వడు. అతి ప్రాముఖ్యమైన విషయం ఏమిటంటే, రాజు దేవుని చట్టాలను అనుసరించగలిగినట్లయితే, ఇశ్రాయేలీయులు ఇంకా రాజు ద్వారా దేవుని చేత పరిపాలింపబడుతూ ఉంటారు. దురదుష్టవశాత్తు, ద్వితీయోపదేశకాండము 17లోని ఉద్దేశాలు హెబ్రీ రాజ్యాలలో ఎప్పుడు గుర్తించబడలేదు.

## న్యాయాధిపతుల కాలము

దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపించిన తరువాత, దాదాపు 40 సంవత్సరములు అరణ్యములో తన ప్రజలను నడిపించాడు, తరువాత ఆయన వారిని కనానును జయించగలిగేలా చేశాడు. అప్పుడా ప్రదేశము పండ్రెండు గోత్రముల మధ్య విభాగింపబడినది. ఆ తరువాత కాలంలో, ప్రజలు నిరంతరంగా దేవుని నుండి దూరంగా తప్పిపోయారు. వారు తప్పిపోయిన ప్రతిసారి, వారిని అణచివేయుటకు దేవుడు అన్యజాతిని వారిమీదికి పంపేవారు. అప్పుడు వారు మారుమనస్సు పొంది కనికరం కొరకు దేవునికి మొఱ్ఱపెడితే, వారిని విడిపించుటకు దేవుడు ఎవరినో ఒకరిని పంపేవాడు. ఈ విడుదల చేయువారినే “న్యాయాధిపతులు” అన్నారు, వారు ఇశ్రాయేలీయులకు ప్రాథమిక నాయకులుగా చాలా సంవత్సరాలు ఉన్నారు.

న్యాయాధిపతుల కాలములో, ప్రతి గోత్రము దాని దాని గుర్తింపును కలిగి, దాని సరిహద్దులలో, దాని సొంత నాయకులను కలిగి కొనసాగినది. ప్రతి గోత్రము ఇతర గోత్రములనుండి స్వతంత్రంగా ఉంది. కొన్ని సార్లు గోత్రాలు కలిసి పని చేసేవి, అయితే, స్వతంత్రంగా ఇతర సేవలతో కలుసుకొనుటకు ఎన్నుకొన్నప్పుడు మాత్రమే అలా చేసేవి. ఇశ్రాయేలీయులు అన్ని గోత్రముల నుండి షిలోహులో శాశ్వత నిర్మాణముగా ఏర్పాటు చేయబడిన ప్రత్యక్షపు గుడారము వద్దకు ఆరాధించుటకు ప్రయాణం చేసేవారు. వారు ప్రత్యేక గోత్రములైనప్పటికి, వారు కుటుంబ బంధాలతో కలిసేవారు, ఉమ్మడి చరిత్ర కలవారు, పరిశుద్ధ స్థలమును కలిసిపంచుకొన్నారు. దేవుని యందు ఉమ్మడి విశ్వాసం కలవారు మరియు మోషే ధర్మశాస్త్రమునకు విధేయత చూపుటలో అన్యోన్య బాధ్యత కలిగి ఉన్నారు.

దేవుని ప్రజలు ధర్మశాస్త్రమును అనుసరించుటకు బదులు అతి తరచుగా అవిధేయులైనారు. మత భ్రష్టత్వమునకు, రాజకీయ అస్థిరతకు న్యాయాధిపతుల కాలము సరియైన సమయముగా ఉంది.

ఈ కాలములో, ఇశ్రాయేలీయులు తమ్మును పరిపాలించుటకు భూ సంబంధమైన రాజు కావాలని కోరుట ప్రారంభించారు. న్యాయాధిపతుల పుస్తకము “ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు, ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను” (న్యాయాధిపతులు 17:6; 21:25 కూడ చూడుము) అని చెప్పినప్పుడు వారి సమిష్టి ఆలోచనను ప్రతిబింబింపజేసినది.

## రాజు కొరకు మనవి చేయుట

చిట్ట చివరకు, “చిత్తగించుము, నీవు వృద్ధుడవు, నీ కుమారులు నీ ప్రవర్తన వంటి ప్రవర్తన కలవారు కారు గనుక, సకలజనుల మర్యాద చొప్పున మాకు ఒక రాజును నియమింపుము,

అతడు మాకు న్యాయము తీర్చునని అతనితో అనిరి” (1 సమూయేలు 8:5) ఇట్లు చెప్పుట ద్వారా ప్రజలు రాజు కావాలని సమూయేలును అడిగారు.

వారి అభ్యర్థన సమూయేలుకు ప్రతికూలంగా ఉంది (1 సమూయేలు 8:6), అయితే, వారి అభ్యర్థనను అంగీకరించమని దేవుడు చెప్పాడు. ఆయన “అందుకు యెహోవా సమూయేలునకు సెలవిచ్చినదేమనగా - జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము, వారు నిన్ను విసర్జింపలేదు గాని తమ్మును ఏలకుండ నన్నే విసర్జించియున్నారు” (1 సమూయేలు 8:7) అన్నాడు. అప్పుడు సమూయేలు, దేవుని ఆజ్ఞ చొప్పున, రాజేమి చేస్తాడో ప్రజలకు చెప్పాడు: రాజు తమ పిల్లలను బలవంతంగా సేనలో చేర్చుకొంటాడు, వారి పొలాలను జప్తుచేస్తాడు, వారి ఉత్పతులపైన పన్ను విధిస్తాడు, మరియు ప్రజలు తన కొరకు పని చేయునట్లు బలవంత పెడతాడు (1 సమూయేలు 8:11-18). అయినప్పటికి, ఇశ్రాయేలీయులు “జనులు చేయు రీతిని మేమును చేయునట్లు మాకు రాజు కావలెను, మా రాజు మాకు న్యాయము తీర్చును, మా ముందర పోవు అతడే మా యుద్ధములను జరిగించుననిరి” (1 సమూయేలు 8:20) అని పట్టు పట్టారు. కాబట్టి, ఇశ్రాయేలీయుల మొదటి రాజుగా సౌలును సమూయేలు అభిషేకించాడు, తద్వారా హెబ్రీ రాజ్యముల శకము ప్రారంభమయింది.

### ఐక్య రాజ్యము

ఐక్య రాజ్యము 120 సంవత్సరములు కొనసాగినది. ఆ కాలములో ఇశ్రాయేలీయుల మీద ముగ్గురు రాజులు రాజ్య పాలన చేశారు. అయినప్పటికి, గోత్ర క్రమము కొనసాగుతూనే ఉంది, జాతి ఐక్యత ముఖ్యంగా, ఉత్తర గోత్రాల మధ్య దక్షిణ గోతాల మధ్య - ఐక్యత బలహీనంగా ఉంది. ఐక్యత ఉంది, కాని అది సులువుగా కరిగిపోయేలా ఉంది.

*సౌలు.* సౌలు రాజులకు న్యాయాధిపతులకు మధ్య ఉన్న ఖాళీని నింపు మధ్యస్థపు వారధిలా ఉన్నాడు. దేవుని చేత ఎన్నుకొనబడినవాడై, ఇశ్రాయేలీయుల శత్రువులను జయించుట ద్వారా, శక్తివంతమైన యోదుడుగా ఆ భూమి మీద పరిపాలించు తన హక్కును నిరూపించుకొన్నాడు. తను రాజుగా ఉండుటకు ఇష్టపడని కొందరిని అతని విజయాలు అతనిని రాజుగా అంగీకరించేలా చేశాయి. అతని రాజరికము, దావీదు, సొలొమోను పరిపాలన లక్షణములైన అధికార స్వామ్య పరిపాలన, ధన సంపదల ఆకర్షణలు లేనట్లు స్పష్టంగా కనిపిస్తుంది. సౌలు అద్భుతమైన భౌతిక లక్షణములను, అతని ఆత్మీయ బలహీనతలు అధిగమిచ్చాయి. అయినప్పటికి, తన రాజరికము చెడిపోయి పాపముతో, దుఃఖముతో ముగిసింది.

*దావీదు.* దావీదు సౌలు కుమారుడు కాదు, కాని, సౌలుకులాగా దావీదు ప్రత్యేకంగా దేవుని చేత ఎన్నుకొనబడినాడు. ప్రవక్తయైన సమూయేలు ఇశ్రాయేలీయుల రెండవ రాజుగా దావీదును అభిషేకించాడు. దావీదు రాచరికము అంతరుద్ధములతో ప్రారంభమయింది, ఆయన రాజైన ఏడు సంవత్సరముల తరువాత చివరిగా ఉత్తర గోత్రాలు ఆయనను రాజుగా అంగీకరించాయి. ఇశ్రాయేలీయుల చుట్టుప్రక్కల రాజ్యములను జయించుట, రాజ్యంలో, తన కుమారుడైన అబ్షాలోము తిరుగుబాటుతో కలిపి అంతర్గత సమస్యలతో ఆయన పరిపాలన లక్షణాలు వివరించబడినవి. తన కుమారుని తిరుగుబాటు ఫలితంగా రాజ్యంలో, తన కుటుంబములో వచ్చిన సమస్యలకు బదులు, దావీదు ఇశ్రాయేలీయుల గొప్ప

రాజుగా గుర్తుంచుకొనబడినాడు. దేవుని పట్ల ఆయనకున్న భక్తి, విశ్వాసం గొప్ప వీరగాథ అయింది. దేవుడతనికి చేసిన వాగ్దానముల తరువాత పాత నిబంధన చరిత్రపై ప్రభావం చూపించాయి. అతనికి గొప్ప పేరు, శత్రువుల నుండి విశ్రాంతి అనుగ్రహింపబడ్డాయి. దేవుడు ఒక గృహమును తన కొరకు (వంశావళి క్రమములో) కడతానని, మరియు తన సంతానము రాజ్యపాలన కొనసాగిస్తాదని వాగ్దానం చేశాడు (2 సమూయేలు 7:8–17). ఈ వాగ్దానాలు చివరిగా "దావీదు నీతి చిగురైన" మెస్సీయా రాకయందు నెరవేర్చబడ్డాయి (యిర్మీయా 33:15; మత్తయి 1:1 చూడుము), "... అతడు రాజై పరిపాలన చేయును, అతడు వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును ..." (యిర్మీయా 23:5, 6).

*సొలొమోను.* సొలొమోను, దావీదు కుమారుడు, అతని తరువాత రాజైయ్యాడు. అతడు ఇశ్రాయేలు సరిహద్దులను విస్తరింపజేసి, విదేశీ వాణిజ్యం ద్వారా తన రాజ్యాన్ని సుసంపన్నం జేశాడు. అతడు ముఖ్యముగా దేవాలయము మరియు అనేక భవన సముదాయములను నిర్మించిన వ్యక్తిగా గుర్తించబడ్డాడు. అతడెంత సంపన్నుడో చారిత్రిక రచయితలు నొక్కి చెప్పారు. తన సంపద తన వశములో ఉన్న ప్రజలకు బహూ భారమైన ఖర్చు అయింది, సొలొమోనుకు అతని ప్రణాళికలు నిర్వహించుటకు అయిన ఖర్చు ఉత్తర గోత్రాల ఖర్చును మించి పోయిందని స్పష్టంగా చెప్పబడినది. అందుకనే వారు సొలొమోను మరణించిన తరువాత ఐక్య రాజ్యము నుండి విడిపోవుటకు సిద్ధపడ్డారు. సొలొమోను "అనేక మంది పర స్త్రీలను మోహించి ... వారిని ఉంచుకొనుచు వచ్చెను ... సొలొమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతల తట్లు త్రిప్పగా" (1 రాజులు 11:1–4), తత్ఫలితంగా, దేవుడు అతనితో తన మరణాంతరం, "ఈ రాజ్యము నీకుండకుండ నిశ్చయముగా తీసివేసి నీ దాసునికిచ్చెదను, అయినను ... రాజ్యమంతయు తీసివేయను, నా దాసుడైన దావీదు నిమిత్తమును ... ఒక గోత్రము నీ కుమారునికిచ్చెదను" (1 రాజులు 11:11–13)[3] అని చెప్పెను.

## రాజ్య విభజన

సొలొమోను మరణానంతరము, అతని కుమారుడు రెహబాము సింహాసనమునకు వచ్చాడు. ఉత్తర గోత్రాల ప్రతి నిధులు తమ పన్నుల భారము తగించమని అడిగారు. అతను తిరస్కరించాడు, కనుక పది గోత్రాల వారు తిరుగుబాటు చేసి యరొబామును తమకు రాజుగా చేసుకొన్నారు. ఉత్తర రాజ్యం "ఇశ్రాయేలు"గా పిలువబడినది. దక్షిణ రాజ్యము "యూదా"గా పిలువబడినది మరియు బెన్యామీను గోత్రము కూడ దానిలో కలిసియున్నది.

## రెండు రాజ్యములు

సుమారు క్రీ.పూ. 930లో రాజ్య విభజన తరువాత, ఇశ్రాయేలు అనే ఉత్తర రాజ్యము, యూదా అనే దక్షిణ రాజ్యము అను రెండు రాజ్యాలు సుమారు రెండువందల సంవత్సరాలు ప్రక్క ప్రక్కనే కలిసి కొనసాగాయి. దానిలో ఎక్కువ భాగము యుద్ధాలు చేసుకొన్నారు (1 రాజులు 14:30; 15:7, 16), కాని కొన్ని సార్లు వారు ఒకరితో ఒకరు సంధి చేసుకొన్నారు (ఉదా. 1 రాజులు 22:4 చూడుము). ఉత్తర రాజ్య రాజులు వివిధ గోత్రాల నుండి వచ్చారు కానీ దక్షిణ రాజ్య రాజులు దావీదు గోత్రము నుండి మాత్రమే వచ్చారు.

రాజ్యం అంతానికొచ్చేసరికి, ఒకరి తరువాత ఒకరు తొందర తొందరగా రాజ్యానికొచ్చారు. ఉత్తర రాజ్యంలో తిరుగుబాటులు, రాజ్యాలను కూలద్రోయుటలు, మరియు రాజకీయ హత్యలు సర్వసాధారణమైనవి.

విభజింపబడిన రాజ్యపు కాలములో, రెండు రాజ్యాలు (సాధారణంగా ఎక్కువ సమయం పరిపాలించిన రాజుల సమయంలో) భౌతికంగా అభివృద్ధి చెందాయి. రెండు రాజ్యాలు, సమానంగా దావీదు, సొలొమోను పరిపాలించిన భూభాగాన్ని కాపాడగలిగాయి. అయినప్పటికి, రెండు రాజ్యాలు, దేవునికి వేరుగా ఉండుటకు అలవాటు పడిన అవిశ్వాసులైన రాజుల చేత నడిపింపబడినవి. అందుకే దేవుడు, సుమారు క్రీ.పూ. 722లో ఉత్తర రాజ్యాన్ని అష్షూరు చెరకు వెళ్లుటకు అనుమతించాడు, ఆ చెరనుండి ఆ రాజ్యం ఎప్పటికి తిరిగిరాలేదు. కొంతమంది భక్తి పరులైన రాజులను బట్టి దక్షిణ రాజ్యము సుమారు మరొక 140 సంవత్సరములు కాపాడబడినది. అయితే, అది కూడ, చివరకు దుర్మార్గంగా తయారవడంవలన దేవుడు దానిని నాశనం చేయ నిశ్చయించుకొన్నాడు. సుమారు క్రీ.పూ. 586లో, ఆ ప్రజలను శిక్షించుటకు బబులోనియులను ఉపయోగించి ఆయన అలా చేశాడు. తుదకు, దేవుడు యూదులను బబులోను చెరనుండి వారి స్వదేశానికి తిరిగి రప్పించాడు.

## దేవుని ప్రణాళిక మరియు రాజ్యములు

దేవుడు హెబ్రీ రాజ్యాలతో ఎలా సంబంధం కలిగియున్నాడు? రాజులు, ప్రజలు మారుమనస్సు పొంది ఆయనవైపు తిరుగునట్లు వారిని అర్థించుటకు దేవుడు ఏలీయా, ఎలీషా, యెషయా, యిర్మీయా మరియు ఆమోసు ప్రవక్తలను పంపుట ద్వారా, వారు ఆయన పట్ల విశ్వాసముతో ఉండెలా ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు, అధిక భాగం రాజులు, ప్రజలు ప్రవక్తల సందేశాలను వినుటకు తిరస్కరించారు. వారి పాపములు, కృతఘ్నత, అవిశ్వాసం మరియు అవిధేయత నిమిత్తము – దేవుడు వారిని శిక్షించాడు. వారి విశ్వాసఘాతకం చివరికి రెండు రాజ్యాలను నాశనమునకు నడిపించింది.

అయినప్పటికి, దేవుడు తన రాజ్యమును నిత్యము స్థిరపరచి, ఆ రాజ్యమునేలుటకు తన సంతానములో ఒకడుండక మానడని దావీదుతో వాగ్దానము చేసేను. అక్కడినుండి, దేవుడు తన ప్రజలతో ఎలా వ్యవహరిస్తున్నాడో అను దానిపై ఆ వాగ్దాన ప్రభావం కనిపిస్తుంది. "... దావీదు హృదయము తన దేవుడైన యెహోవా యెడల యదార్థముగా ఉన్నట్లు ... తన జీవిత దినమున్నియు యెహోవా దృష్టికి యథార్థముగా నడుచుకొనుచు, యెహోవా అతనికిచ్చిన ఆజ్ఞలలో దేని విషయమందును తప్పిపోకుండెను" (1 రాజులు 15:3, 11[4]). దావీదు ఆ విధముగా ఎత్తిపట్టబడెను. దావీదు తన్నుతాను దేవుని వశము చేసుకొనుటవలనను దావీదుకు దేవుడిచ్చిన వాగ్దానము వలనను, పూర్తి నాశనము కాకుండ యూదా ప్రత్యేకపరచబడెను (1 రాజులు 15:4; 2 రాజులు 19:34). ప్రవక్తలు తరచుగా దేవుడు దావీదుకు చేసిన వాగ్దానములను ఉదహరిస్తూ వాటిని జ్ఞాపకం చేశారు. దావీదు నుండి వచ్చిన యొకడు, మెస్సీయాగా తెలియబడి, దేవుని ప్రజలను రక్షిస్తాడని ప్రవక్తలు భవిష్యత్తును చూచారు (యెషయా 9:6, 7; యిర్మీయా 33:14–17; ఆమోసు 9:11). దావీదు సంతతినుండి వచ్చిన రాజు నిత్యము రాజ్యపరిపాలన చేస్తాడు అను వాగ్దానము క్రీస్తునందు నెరవేరినట్లు క్రొత్తనిబంధన స్పష్టంగా బోధిస్తుంది (మత్తయి 1:1; లూకా 1:32, 33).

దావీదు, ఆయన వారసుల యొక్క భౌతిక పరిపాలన, రాజుల రాజు అయిన నజరేయుడైన యేసు క్రీస్తు యొక్క ఆత్మసంబంధమైన పరిపాలనకు మనుష్యులను సిద్ధపరిచింది.

## 1, 2 సమూయేలు, 1, 2 రాజులు మరియు 1, 2 దినవృత్తాంతముల యొక్క అవలోకనము

హెబ్రీ రాజ్యాల కాలాన్ని కొలిచిన సమాచారాన్ని అనేక పాతనిబంధన గ్రంథాలు ఇస్తున్నాయి. ఈ కథ ఎలా అభివృద్ధి చెందిందో ఆ సంక్షేపాన్ని[5] ఈ క్రింది చారిత్రిక గ్రంథాలు చూపిస్తున్నాయి:[6]

- *1 & 2 సమూయేలు*[7] న్యాయాధిపతులు కాలాంతాన్ని, ఐక్య రాజ్య ప్రారంభాన్ని వివరిస్తుంది, 1 సమూయేలు సౌలు రాజరికాన్ని గూర్చి మరియు 2 సమూయేలు దావీదు రాజరికాన్ని గూర్చి చెప్పుచున్నాడు.
- *1 & 2 రాజులు* 1, 2 సమూయేలులో ప్రారంభమైన కథను దావీదు రాజ్యపు ముగింపు వరకు కొనసాగిస్తున్నాయి. 1 రాజులు సొలొమోను రాజరికాన్ని గూర్చి, రాజ్య విభజనను గూర్చి, ఆ తరువాత దక్షిణ రాజ్యమైన యూదా తనంతట తాను స్థాపింపబడు కాలము మరియు రాజ్య విభజన మరియు రెండు రాజ్యాల కథను వివరిస్తున్నాయి. ఇవి యూదా నాశనము మరియు బబులోను చెర ప్రారంభముతో ముగిస్తున్నాయి. మొదటి రాజుల ఉత్తర రాజ్యపు రాజైన ఆహాబు, దక్షిణ రాజ్యపు రాజైన యెహోషాపాతు మరణాలతో ముగిస్తుంది. రెండవ రాజులు మోయాబు తిరుగుబాటును, ఇశ్రాయేలు రాజైన అహజ్య మరణమును వివరిస్తూ ప్రారంభమవుతుంది, ఇది యూదా పతనము మరియు బబులోను చెరలో యెహోయాకీను పొందిన ఉపచారమును వివరిస్తూ ముగిస్తుంది.
- *1 & 2 దినవృత్తాంతాలు* ఆదాము వరకు వెనుకకు ఉన్న వంశావళులు కలిగియుంది. ఈ పుస్తకాలు సౌలు రాజు దగ్గరనుండి బబులోను చెరవరకు ఉన్న ఇశ్రాయేలు రాజ్యాల కథను, 1, 2 సమూయేలు మరియు 1, 2 రాజులలో ఉన్నదానికి అధిక సమాచారాన్ని జోడిస్తూ తిరిగి చెబుతాయి. మొదటి దినవృత్తాంతాలు దావీదు మరణముతో ముగిస్తుంది మరియు రెండవ దినవృత్తాంతాలు సొలొమోను రాజరికముతో ప్రారంభమవుతుంది. రెండవ దినవృత్తాంతాలు యూదులు వారి సొంత దేశమునకు తిరిగి వెళ్లుటకు రాజైన కోరెషు ఇచ్చిన ఆజ్ఞతో ముగిస్తుంది.

### రాజుల కాలక్రమాన్ని చూడు

1, 2 రాజులలో, 1, 2 దినవృత్తాంతములలో సంభవించిన వాటి కాలమును గూర్చి పండితులచే ఇవ్వబడిన తారీఖులు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. లేఖనాలలో ఇవ్వబడిన చారిత్రిక గమనికలు సంబంధంగలవిగా ఉన్నాయి, దక్షిణ రాజ్యపు రాజులు, అదే సమయములో ఉత్తర రాజ్యాన్ని పాలిస్తున్న రాజులతో అనుసందానించబడిరి. వాస్తవ కాలెండర్ తారీఖులు

ఇవ్వబడలేదు.

రాజుల కాలానికి కచ్చితమైన తారీఖులను సూచించుటకు ప్రయత్నించుటలో సవాళ్ళు ఎదురైయ్యాయి. ఇక్కడ కొన్ని, విబేధాలకు మూలమైన ప్రధాన కారణాలు ఇవ్వబడ్డాయి.

- కొంతమంది పండితులు కొన్ని గుర్తులు కచ్చితంగా లేక అక్షరార్థంగా[8] కాక సుమారుగా చెప్పబడవని నమ్ముతారు.
- ఉత్తర, దక్షిణ రెండు రాజ్యాలలో సంభవించిన ప్రస్తుత పరిపాలనను, సహ రాజ ప్రతినిధుల పాలనా కాలాన్ని, ఆ రాజ్యాలు ఉనికిలో ఉన్న కాలానికి కలిపి సరిచేయుట అసాధ్యమయినది.
- అధికారంలోనికి వచ్చిన, ఇశ్రాయేలులో తిబ్ని, యూదాలో అత్తాలియ లాంటి వారు ఎప్పుడూ పరిపాలకులుగా లెక్కింపబడలేదు.
- ఇశ్రాయేలులో సంవత్సరం నిసాన్ (మార్చి/ఎప్రిల్)[9] నెలతో ప్రారంభమవుతుండగా, యూదాలో సంవత్సరం తిశ్రి (సెప్టెంబర్/అక్టోబర్) నెలతో ప్రారంభమవుతుంది. ఇది కచ్చితమైన నెల యొక్క చేర్పు తెలియకపోతే, రాజ్య విషయకమైన సంవత్సరాలను అనిశ్చయం చేస్తుంది.
- ఇశ్రాయేలు, యూదా రాజుల పాలనలను తెలియజేయుటలో రెండు ప్రత్యేక తారీఖుల పద్ధతులు వివరించబడివి. "చేర్చిన సంవత్సరం … రాజుల పరిపాలన మొత్తములో సంవత్సరాల *భాగాన్ని* ఈ పద్ధతి లెక్కించలేదు. అతని మొదటి, పూర్తి క్యాలాండరు సంవత్సరమునకు *ముందు*, ఆ సమయంలో రాజుకు వచ్చే సంవత్సరం అతనికి చేర్చిన సంవత్సరంగా తలంచబడినది. ఈ పద్ధతి కచ్చితమైన చారిత్రిక లెక్కింపునకు అనుమతించబడినది"[10] దీనికి విరుద్ధముగా, పాలనలను తెలుపుటలో ఆ సంవత్సరములో రెండవ సారి నమోదు చేసే ఫలితంతో చేర్చబడని సంవత్సరపు పద్ధతి, ప్రతి పాక్షిక సంవత్సరాన్ని లెక్కిస్తుంది.

---

సూచనలు

[1]ఈ జాబితా బి. యస్. డీన్ నుండి పొందుపరచబడినవి, "Outline of Bible History," *Truth for Today*. [2]ఇక్కడ ఐక్య రాజ్యపు రాజులకు ఇవ్వబడిన తారీఖులు J. Barton Payne, *An Outline of Hebrew History* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 92, 101, 111 నుండి తీసుకొనబడినవి. క్రీ.పూ. 1000 తరువాత సంఘటనలకు ఇవ్వబడిన తారీకులు పది, పదిహేను సంవత్సరముల వ్యత్యాసం కలిగి ఉన్నవి. ఈ పతన క్రమములో, విభాగ రాజ్యములకు సంబంధించిన తారీఖులు Edwin R. Thiele, *A Chronology of the Hebrew Kings* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 76-78 పై ఆధారపడి ఉన్నవి. [3]1 రాజులు 11:32, 36లో అహియా యరొబాముకు కేవలం ఒక గోత్రాన్నే దక్షిణ రాజ్యాన్ని చేరుస్తూ యూదానే సూచించాడు. తరువాత అది బెన్యామీనును కలిగి ఉంది. యూదా బెన్యామీనులు రాజ్యము విడిపోయిన తరువాత క్రమముగా కలిపే సూచించబడ్డారు. ఉదాహరణకు, 1 రాజులు 12:21, 23; 2 దినవృత్తాంతములు 11:1, 3, 10, 12, 23 చూడుము. [4]2 రాజులు 14:3; 16:2; 18:3; 22:2 కూడ చూడుము. [5]ఈ సంక్షేపం, Coy Roper, "O.T. Books of History," in "Interpreting the Scriptures, 1" *Truth for Today*. [6]అంతేగాక, ప్రవక్తల (ముఖ్యముగా యెషయా, యిర్మీయా) రచనలు కొన్ని, హెబ్రీ రాజ్యాలు, వాటి రాజులకు సంబంధించి కథలు కలిగి ఉన్నాయి. [7]వాస్తవంగా 1, 2 సమూయేలని మనకు తెలిసిన పుస్తకాలు ఒకే వ్రాత ప్రతి, ఎందుకంటే, 1 సమూయేలులో చెప్పబడిన కథయొక్క కొనసాగింపు 2 సమూయేలులో ఎలాంటి భంగము లేకుండ కొనసాగుటే నిదర్శనం. స్పష్టంగా, అసలైన వ్రాత ప్రతి ఒక చుట్టలో ఇమడ (పట్ట) నందున రెండుగా విభాగింపబడినది. అలాగే 1, 2 రాజులు, 1, 2 దినవృత్తాంతములకు కూడ చెప్పబడినది. [8]Donald Wiseman, *1 & 2 Kings: An Introduction & Commentary,*

Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1993), 27. [9]Ibid. [10]Arthur Cundall, “Unravelling the Chronology of the Kings,” in *Eerdmans’ Handbook to the Bible,* ed. David Alexander and Pat Alexander, rev. ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 269.